కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
బుధవారం 05 ఫిబ్రవరి 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## కేంద్రానిది రాజకీయ బడ్జెట్

- ఆర్థిక అంతరాలు పెంచుతున్న బీజేపీ విధానాలు
- స్థానిక ఎన్నికలకు సిద్ధం కండి
- సి.పి.ఐ జిల్లా సమితి సమావేశంలో కూనంనేని

3




# మానవాళికి పెను ప్రమాదకరం క్యాన్సర్

- క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులో జిల్లా జడ్జి కేవీ శేఖర్
- 2025 చివరి నాటికి ప్రపంచంలో 2.13 కోట్ల మందికి క్యాన్సర్ సోకే అవకాశం
- వివిధ రకాల క్యాన్సర్ లతో దేశంలో నిత్యం 1600 మంది మృత్యువాత..
- ఖమ్మంలో క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు గ్రాండ్ సక్సెస్
- 80 కేంద్రాలలో 400 మందికి వైద్య పరీక్షలు
- ఖమ్మం ఐఎంఏకు పలువురు ప్రముఖుల అభినందనలు




వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి

క్యాన్సర్ కర్కశమైంది. ఎవరినీ కనికరించదు. ఎవరికైనా రావొచ్చు. మనదేశంలో ప్రతి సంవత్సరం 14 లక్షలకు పైగా కొత్త కేసులు నమోదవుతుండగా..9 లక్షలకు పైగా మరణాలు సంభవిస్తున్నాయని అంచ నా వేస్తున్నారని ఖమ్మం జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కెవి శేఖర్ అన్నారు ఫిబ్రవరి 4 ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా ఖమ్మం ఐఎంఏ ఆధ్వర్యంలో మిగతా 2లో..



## కాకిలెక్కలను తలపిస్తున్న కుల గణన

- ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఎద్దేవా

4



## మీ ప్రేమ అభిమానాలు జీవితంలో మర్చిపోలేను

3



## అడవులు లేనిది.. అభివృద్ధి లేదు..

- అభివృద్ధి చెందలేం...
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రకృతిని వెంటబెట్టుకొని, ప్రకృతితోనే నడవాలి
- అటవీ కార్యాలయ భవన శతాబ్ది వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

5





## ఎన్నాళ్లు మీ మోసాలు...

- మార్కెట్‌లో గర్జించిన సీపీఐ
- మిర్చిరైతులను దెబ్బతీస్తున్న సిండికేట్
- జెండాపాటలోనే మోసం
- రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం
- జెండాపాటను అడ్డుకున్న సి.పి.ఐ, రైతు సంఘం
- రైతులకు న్యాయం జరిగేలా చూస్తాం: ఎ.ఎం.సి. ఛైర్మన్

3

## దేశ ప్రజలు మెచ్చిన బడ్జెట్...

- బీజేపీ స్టేట్ కౌన్సిల్ సభ్యులు డా.శీలం పాపారావు
- కేంద్ర వార్షిక బడ్జెట్‌ను ప్రశంసిస్తూ
- ఖమ్మంలో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

4



## కేసీఆర్ సోదరి సకలమ్మకు వద్దిరాజు నివాళులు







హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు అక్క స్వర్గీయ చీటి సకలమ్మకు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఘనంగా నివాళులర్పించా రు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఐదవ అక్క సకలమ్మ గత నెల 24వతేదీన మృతి చెందిన విషయం తెలిసిందే.ఆమె ద్వాదశ దినకర్మ కొంపెల్లి చంద్రారెడ్డి గార్డెన్స్ ఫంక్షన్ హాలులో మంగళవారం జరిగింది.ఈ కార్యానికి ఎంపీ రవిచంద్ర హాజరై మొదట కేసీఆర్ గారిని కలిసి,ఆ తర్వాత సకలమ్మ చిత్రపటానికి పూలుజల్లి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.ఎంపీ రవిచంద్ర స్వర్గీయ సకలమ్మ కుమారులు నర్సింగరావు, ఉమేష్ రావు, వారి కుటుంబ సభ్యులు,బంధుమిత్రులను పరామర్శించి,ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర వెంట బీఆర్ఎస్ నాయకులు ఆర్వీ మహేందర్, గజ్జెల నగేష్,జెన్నాయికోడే జగన్మోహన్,కోతి కిశోర్,నరేందర్ తదితరులు ఉన్నారు.

## మరో బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం

- **బీవీకే ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ఏర్పాటు**



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

మాజీ ఎమ్మెల్యే బోడిపూడి వెంకటేశ్వరరావు పేరుతో ఖమ్మం సుందరయ్య భవన్ లో నడుస్తున్న బోడిపూడి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మరో ఉచిత కార్యక్రమం ప్రారంభం అయింది. దాతలు సహకారంతో ఉచిత కుట్టు మిషన్ కార్యక్రమాన్ని బీవీకే ట్రస్ట్ మేనేజర్ వై శ్రీనివాసరావు, సీఐటీయూ నాయకులు యర్రా శ్రీకాంత్, వై విక్రమ్ ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ %దీఎఖ% ఆధ్వర్యంలో గత 15 సంవత్సరాలుగా పేద విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం, పేద ప్రజల కోసం ప్రతి నెలా మెడికల్ క్యాంపు నిర్వహణ చేస్తున్నాము అని తెలిపారు. ప్రధానంగా కరోనా సమయంలో పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేపట్టామని పేర్కొన్నారు. ఈమధ్య వచ్చిన వరదలు సమయంలో కూడా ఉచితంగా సరుకులు పంపిణీ చేశామని తెలిపారు. దాతలు సహకారంతో సేవా కార్యక్రమాలు పెంచుతాం అని తెలిపారు. మూడు నెలల పాటు మహిళలు కుట్టు మిషన్ ద్వారా శిక్షణ పొందిన వారికి ఉచితంగా కుట్టు మిషన్ ఇస్తున్నట్లు చెప్పారు. ఖమ్మం జిల్లాలో ఎవరైనా ఈ సహకారం పొంద వచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు %పీూ%. జబ్బర్, ఎస్.నవీన్ రెడ్డి, అఫ్జల్, వాసిరెడ్డి వీరభద్రం, బి సుదర్శన్, గోవిందరావు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మానవాళికి పెను ప్రమాదకరం క్యాన్సర్

(మొదటిపేజీ తరువాయి..)

ఏర్పాటుచేసిన క్యాన్సర్ అవగాహన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపుకు ముఖ్యఅతిథిగా హాజరైన ఖమ్మం జిల్లా జడ్జి కెవి శేఖర్ మాట్లాడుతూ మానవాళికి పెను ప్రమాదకరంగా క్యాన్సర్ వ్యాధి విద్యుర్మిస్తోందన్నారు 2025 చివరి నాటికి ప్రపంచవ్యాప్తంగా 2.13 కోట్ల మందికి క్యాన్సర్స్ ఒకే అవకాశం ఉందని వైద్య నివేదికలు వెల్లడిస్తున్నాయి అన్నారు భారతదేశంలో గర్భాశయం ముఖద్వారా క్యాన్సర్ కారణంగా నిత్యం రెండు వందల మంది మహిళలు మృత్యువాత పడుతున్నారని ఈ క్యాన్సర్ తో పాటు వివిధ క్యాన్సర్లతో కలుపుకొని మొత్తం భారతదేశంలో ప్రతిరోజు 1600 మంది తనువు చాలిస్తున్నారని జిల్లా జావేదన వ్యక్తం చేశారు. ఐఎంఏ ఖమ్మం జిల్లా అధ్యక్షులు డాక్టర్ కంభంపాటి నారాయణరావు శ్రీరక్ష హాస్పిటల్స్ అధినేత గోంగూర వెంకటేశ్వర్లు లయన్స్ క్లబ్ ఖమ్మం అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు ఫాగ్సీ జిల్లా కార్యదర్శి రెహానా బేగం తదితరులు మాట్లాడుతూ...తొలిదశలో క్యాన్సర్ ను గుర్తించటం, త్వరగా చికిత్స చేయటం ద్వారా మూడింట ఒక వంతు మరణాలను ఆపొచ్చని అన్నారు. అందువల్ల క్యాన్సర్ మీద అవగాహన కలిగి ఉండటం, లక్షణాల మీద కన్నేయటం, నివారణ మార్గాల గురించి తెలుసుకొని ఉండటం ఎంతైనా అవసరమని వారు తెలిపారు.

**లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు**

ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ఖమ్మంలోని శ్రీదేవీ నర్సింగ్ హెూం, వ లయన్స్ క్లబ్ ఉమ్మడిగా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపును లయన్స్ క్లబ్



ఖమ్మం అధ్యక్షులు, ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. బొల్లికొండ శ్రీనివాసరావు, డా.శ్రీదేవి మాట్లాడుతూ.. క్యాన్సర్ నుంచి కాపాడుకోండి, నివారించుకోండి, జీవించండి. ఇప్పుడిదే మన నినాదం కావాలని అన్నారు. మనకు తెలియకుండా వచ్చే క్యాన్సర్ల విషయంలో చేయగలిగిందేమీ లేదు. కానీ ఆయా కారణాలతో వచ్చే క్యాన్సర్లను చాలావరకూ నివారించుకోవచ్చని వారు అన్నారు.. సుమారు 63శాతం క్యాన్సర్లు నివారించుకోదగినవే. గొంతు, నోరు, అన్నవాహిక, ఊపిరితిత్తి, జీర్ణాశయం, పేగులు, మలద్వార క్యాన్సర్లు రాకుండా చూసుకోవచ్చు. అంటే వీటికి ఒకరకంగా మనం, మన అలవాట్లే కారణమ న్నమాట. కాబట్టి మనమే సరిదిద్దుకోవాలి. జీవనశైలిని మార్చుకోవటం ముఖ్యం. జన్యుపరంగా క్యాన్సర్ వచ్చే అవకాశమున్నా ఆహార, విహార మార్పులతో నివారించుకునే వీలుందని వారు తెలిపారు. జీవనశైలి మార్పుల్లో అతి ముఖ్యమైంది ఆహారం. ఇందులో శాకాహారం మరీ ముఖ్యమైంది. కూరగాయలు, ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని వారు కోరారు. మాంసాహారులైతే మాంసం తగ్గించుకోవాలి. ఆయా కాలాల్లో దొరికే తాజా పండ్లు విధిగా తినాలి. కూరగాయల్లో, పండ్లలో క్యాన్సర్ను నిరోధించే పోషకాలు దండిగా ఉంటాయని వారు తెలిపారు.

**ఖమ్మంలో ఐఎంఏ క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు గ్రాండ్ సక్సెస్**

ఫిబ్రవరి 4 ప్రపంచ క్యాన్సర్ అవగాహనా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖమ్మం ఐఎంఏ ఆధ్వర్యంలో ఫాగ్సీ సహకారం తో మహిళలకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులు ఖమ్మం లోని అన్ని గైనాకలజీ డాక్టర్స్ హాస్పిటల్స్ లో ఉచితంగా గర్భాశయ ముఖద్వార, గర్భకోశ, గర్భశాయ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ కి సంబంధించిన పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. వైద్యుల సిఫార్సు మీద అవసరమైన పరీక్షలు మామోగ్రామ్, అల్ట్రా సౌండ్ లాంటివి తగ్గింపు ధరలలో అన్ని స్కాన్ సెంటర్స్ లో చేశారు. ఈ అవకాశాన్ని సుమారుగా 80 హాస్పిటల్స్‌లో 400 మంది వరకు ఉపయోగించుకున్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా లీగల్ సెల్ సీనియర్ సివిల్ జడ్జి కేవీ శేఖర్ ప్రారంభించారు. ఐఎంఏ అధ్యక్షులు డా. కంభంపాటి నారాయణరావు, కార్యదర్శి డా. కే. జగదీష్ బాబు, ఫాగ్సీ బాధ్యులు డా. రెహనా భెగం, శ్రీ రక్ష హిస్పిటల్స్ అధినేత డా. గోంగూర వెంకటేశ్వర్లు, రేడియాలజీ బాధ్యులు, స్నేహ డయాగ్నస్టిక్ సెంటర్ డా. అనిల కుమార్ రెడ్డి పాల్గొన్నారు. క్యాన్సర్ ని ముందుగానే గుర్తిస్తే తక్కువ ఖర్చు తోనే వైద్యం చెయ్యొచ్చు అని క్యాన్సర్ పట్ల అవగాహన కలిగి త్వరగా డాక్టర్ ని సంప్రదించాలని, క్యాన్సర్ కారకాలైన అంబర్ గుట్కా సిగరెట్ మద్యం ప్లాస్టిక్ వస్తువులల్లో తిండి పదార్థాలు వాడరాదనీ పిలుపినిచ్చారు. ఐఎంఏ ఇక ముందు కూడా ఇలాంటి ప్రజా ప్రయోజన కార్యక్రమాలు నిర్వహిస్తుంది అని తెలియజేసినారు.

## అక్షరాలతోవ 7వ వార్షికోత్సవం వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

- **9న జెడ్పీ మీటింగ్ హాల్‌లో నిర్వహణ**
- **అంతర్జాతీయ స్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచిన కథల, కవితల పుస్తకం అవిష్కరణ**
- **ముగ్గురు కథా రచయితలకు అక్షరాల తోవ పురస్కారం**

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్




ఈ నెల 9న ఖమ్మం లోని జెడ్పీ మీటింగ్ హాల్ లో ఉదయం 10 గంటలకు జరుగనున్న సుప్రసిద్ధ సాహితీ సంస్థ అక్షరాల తోవ ఏడో వార్షికోత్సవం వాల్‌పోస్టర్‌ను ఖమ్మంలోని న్యూఇరా స్కూల్ ప్రాంగణంలో ప్రముఖ కవి, విద్యావేత్త మువ్వా శ్రీనివాసరావు, విద్యావేత్త, సామాజిక విశ్లేషకులు ఐ.వి రమణారావు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో అక్షరాల తోవ సాహిత్య సంస్థ చేస్తున్న సేవ ఎనలేనిదన్నారు. వర్ధమాన, ఔత్సాహిక కవులను ప్రోత్సహించడం, బాలసాహిత్యాన్ని ప్రోత్సహించేలా పాఠశాలల్లో సదస్సులు నిర్వహించడం అభినందనీయమన్నారు. 7వ వార్షికోత్సవం సభ విజయవంతం కావాలని అభిలాషించారు. అనంతరం అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్ మాట్లాడుతూ 9న జరిగే వార్షికోత్సవ సభను జయప్రదం చేయాలని కోరారు. అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన కథల, కవితల పోటీల్లో గెలుపొందిన వారి కథలు, కవితలతో రూపొందించిన పుస్తకాన్ని అవిష్కరించనున్నట్లు తెలిపారు. ప్రతి ఏటా అందజేసే అక్షరాల తోవ పురస్కారాన్ని కథల పోటీల్లో విజేతలుగా నిలిచిన ముగ్గురికి అందజేయనున్నట్లు తెలిపారు. సాహితీ ప్రియులు, పోషకులు, కవులు, రచయితలు, కళాకారులు పాల్గొని వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# కేంద్రానిది రాజకీయ బడ్జెట్

- **ఆర్థిక అంతరాలు పెంచుతున్న బీజేపీ విధానాలు**
- **స్థానిక ఎన్నికలకు సిద్ధం కండి**
- **సి.పి.ఐ జిల్లా సమితి సమావేశంలో కూనంనేని**




**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ బీజేపీ బడ్జెట్ అని బీజేపీ రాజకీయ అవసరాలను తీర్చేవిధంగా బడ్జెట్ ఉందని సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. బీజేపీ రాజకీయ అవసరాలకనుగుణంగా కేటాయింపులు న్నాయని ఆయన తెలిపారు. సి.పి.ఐ జిల్లా సమితి సమావేశం సోమవారం కొండపర్తిగోవిందరాలు అధ్యక్షతన స్థానిక గిరిప్రసాద్భవన్లో జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సాంబశివ రావు మాట్లాడుతూ బీజేపీ విధానాలతోఆర్థిక అంతరాలు పెరుగుతున్నాయని, పేదలు మరింత పేదలవుతుంటే సంపన్నులు మరింత సంపద పోగేసుకునే అవకాశాన్ని బీజేపీ కల్పిస్తుందని ఆయన అన్నారు. బడ్జెట్ తర్వాత సామాన్య ప్రజలకు సైతం బీజేపీ విధానాలు అవగతమవుతు న్నాయని వేతన జీవులకు ఊరట అన్న ప్రకటన సోమవారం నిర్మలా సీతారామన్ ప్రకటనతో వేతన జీవులను సైతం ఆలోచింప చేస్తుందన్నారు. ఒక మత విశ్వాసలను రెచ్చగొడుతూ మరోపక్క ప్రైవేటీకరణను వేగవంతం చేస్తూ దేశంలో శాంతి, ప్రజా స్వామ్య పరిరక్షణకు బీజేపీ ప్రమాదకరంగా మారిందన్నారు. ధరల నియంత్రణపై కేంద్రప్రభు త్వం పట్టుకోల్పోయిందని రైతులు వ్యవసాయ కూలీలు కార్మికులను పూర్తిగా విస్మరించారని సాంబశివరావు తెలిపారు. తెలంగాణాలోని రేవంత్ సర్కార్ సైతం ప్రజల ఆలోచనలకనుగు ణంగా పథకాలను అమలు చేయవలసి ఉన్నదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉన్న విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని సాంబశివరావు సూచించారు. అతిత్వరలో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగే అవకాశం వున్నదని పంచాయ తీలు, ఎం.పి.టిసి, జెడ్పీటీలలో మెరుగైన ఫలితా లను సాధించేందుకు పార్టీకృషి చేయాలని, పార్టీ బలానికి అనుగుణంగా ఫలితాలొచ్చేలా నేతలు కృషిచేయాలన్నారు. పార్టీ శతాబ్ది ఉత్సవాల సభ డిసెంబర్ 26న ఖమ్మం జరుగనున్నదని ఇందుకో సం పార్టీ క్యాలండర్ ఏర్పాటు చేసుకొని తదనుగు ణంగా పార్టీ కార్యక్రమాలను చేపట్టాలన్నారు. క్యాడర్ను సన్నద్ధం చేసేందుకుసభలు, సమావేశాలు సెమినార్లు నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో సి.పి.ఐ జాతీయ సమితిసభ్యులు బాగం హేమంతరావు, సి.పి.ఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమీషన్ ఛైర్మెన్ మహ్మద్ మౌలాన తదితరులు పాల్గొన్నారు. సభకు ముందు సంతాప తీర్మానాన్ని రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు ప్రవేశపెట్టారు.

## ఇన్ఫోసిస్ సాఫ్ట్వేర్ సంస్థకు ఐదుగురు యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక



**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

ప్రముఖ సాఫ్ట్వేర్ దిగ్గజ సంస్థ ఇన్ఫోసిస్ లిమిటెడు తమ కళాశాలకు చెందిన 5గురు విద్యార్థినులు ఎంపికైనట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. గత వారం హైదరాబాద్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్యాంపస్ పూల్ డ్రైవ్లో తమ విద్యార్థినులు అద్భుత ప్రతిభను కనబరచారని, జిల్లాలోని అత్యధికంగా 5గురు ఎంపికవ్వడం తమకు గర్వకారణమని కృష్ణ తెలిపారు. అటానమస్ హోదాను సాధించిన అనంతరం తమ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణను అందించడం ద్వారా ఈ ఫలితాలు సాధించగలిగామని వారు తెలిపారు. వివిధ దశలలో నిర్వహించిన ఎంపికల పరీక్షలలో మొదట ఆన్లైన్ టెస్ట్లో 9 మంది ఎంపిక అవ్వగా, చివరి హెచ్. ఆర్. రౌండ్లో 5 గురు అర్హత సాధించారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. ఎంపికైన విద్యార్థులు 6 నెలల పాటు శిక్షణలో భాగంగా 3.60 లక్షల రూపాయలు అందుకుంటారని, తదనంతరం 9 లక్షల పై చిలుకు వార్షిక ఆదాయం పొందుతారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? జె. రవీంద్రబాబు, డా? యస్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నాళ్లు మీ మోసాలు...

- **మార్కెట్లో గర్జించిన సీపీఐ**
- **మిర్చిరైతులను దెబ్బతీస్తున్న సిండికేట్**
- **జెండాపాటలోనే మోసం**
- **రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం**
- **జెండాపాటను అడ్డుకున్న సి.పి.ఐ, రైతు సంఘం**
- **రైతులకు న్యాయం జరిగేలా చూస్తాం: ఎ.ఎం.సి. ఛైర్మెన్**



**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఖమ్మం మార్కెట్లో ధర రాకుండా మిర్చిరైతులను సిండికేట్ వ్యవహారం రైతులను దెబ్బతీస్తున్నదని తెలంగాణా రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు ఆరోపించారు.వ్యాపారులు సిండికేట్గా ఏర్పడి మిర్చిరైతులకు ధర రాకుండా నియంత్రిస్తున్నారని ఆయన తెలిపారు. పరిస్థితిలో మార్పురాకుంటే ఖమ్మం మిర్చియార్డ్లో లావాదేవీలను అడ్డు కుంటామని ఆయన హెచ్చరించారు. భారత కమ్యూనిస్టుపార్టీ (సి.పి.ఐ) తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యం లో సోమవారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో జరిగిన మిర్చి జెండాపాటను అడ్డుకున్నారు. వ్యాపారులు సిండికేట్గా మారి మిర్చిరైతులకు గిట్టుబాటు ధరలేకు ండా అడ్డుకుంటున్నారని రైతులతో కలిసి ఆందోళన చేపట్టారు. ఆందోళనతో దిగివ చ్చిన మార్కెట్ కమీషనర్ తిరిగి జెండా పాటను నిర్వహించారు. మొదట రూ.13 వేలుగా నిర్ణయం జరిగిన జెండాపాట, సి.పి.ఐ, రైతు సంఘం ఆందోళన తరువాత మరల జెండాపాట నిర్వహించ గా రూ.14,200/- లుగా నిర్ణయించారు. కేవలం వ్యాపారులు సిండికేట్ కారణంగా నే మిర్చిధర తగ్గుతుందని దీనితో మరోసా రి రుజువైంది. రైతు సంఘం, సి.పి.ఐ ఆందోళనతో వ్యాపార లావాదేవీలు రెండు గంటలపాటు నిలిచిపోయాయి.

## కోలాహలంగా... కమ్మ మహాజన సంఘం ఎన్నికలు

- **పలువురి నామినేషన్లు...**
- **ఏకగ్రీవంగా ఎన్నుకునే అవకాశం**



**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఖమ్మం మహాజన సంఘం ఎన్నికలకు మంగళవారం నామినేషన్ల ప్రక్రియ స్వర్ణ భారతి కమ్మ వారి కల్యాణ మండపంలో జరిగింది. ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు సాగింది. సంఘ పెద్దల ఆధ్వర్యంలో నియమించబడిన కమ్మ మహా జన సంఘం కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు గత వారం రోజులుగా సంఘ సభ్యులతో మాట్లాడి కార్యావర్గాన్ని ఏకగ్రీవం చేసేందుకు ప్రయత్నించారు. నామినేషన్ లు వేసిన వారి వివరాలు ఇలా ఉన్నాయి.

ప్రెసిడెంట్: కొల్లు రఘు సత్యనారాయణ
వైస్ ప్రెసిడెంట్: శ్రీమతి కర్ణాటి రమాదేవి
జనరల్ సెక్రెటరీ :చావా రాము
జాయింట్ సెక్రెటరీ: వజ్జా శ్రీనివాసరావు
ట్రెజరర్ : తుళ్లూరి నిర్మల
ఈసీ మెంబర్స్
1)తుమ్మలపల్లి నాగేశ్వరావు
2)మోత్కూరు సత్యం
3)శ్రీమతి మేదరమెట్ల స్వరూప రాణి
4)నంబూరి ప్రసాద్
5)డాక్టర్ పోతేనేని భూమేశ్వర్
6)నల్లమల ఆనంద్
7)కోలేటి నవీన్

**కోఆప్షన్ మెంబర్స్**
1) తాళ్లూరి మురళి కృష్ణ
2) బండి రవికుమార్

నామినేషన్ల కార్యక్రమానికి సంఘం ప్రాథమిక సభ్యులు భారీ గా హాజరు అయ్యారు. కేవలం ఒక సెట్ నామినేషన్ మాత్రమే పడటంతో ఈ ఎన్నిక ఏకగ్రీవం అయినట్లే. ఎన్నికల అధికారిగా ప్రముఖ న్యాయవాది నల్లమల నవీన్ చైతన్య, సహాయ ఎన్నికల అధికారిగా మాజీ ఎంఆర్వో ఎం సుబ్బయ్య వ్యవహరించారు.

## మీ ప్రేమ అభిమానాలు జీవితంలో మర్చిపోలేను



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

నా జన్మదినం సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు నాపై చూపించిన ప్రేమ అభిమానాలు మర్చిపోలేనివని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ గారు తెలిపారు. నా పుట్టినరోజు సందర్భంగా వ్యక్తిగతంగా నన్ను కలిసి, ఫోన్ల ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అని యుగంధర్ తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా జన్మదిన సందర్భంగా ఏర్పాటుచేసిన కొన్ని కార్యక్రమాలకు సమయం అనుకూలించకపోవడం వలన పాల్గొనలేకపోయానని మనస్ఫూర్తిగా నన్ను క్షమించమని డాక్టర్ తుమ్మల యుగంధర్ పేర్కొన్నారు. నా జన్మదిన సందర్భంగా మేఘ రక్తదాన శిబిరం, హెల్త్ క్యాంపులు ఏర్పాటుచేసిన కాంగ్రెస్ కార్యకర్తలకు, తుమ్మల అభిమానులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. మీరు చూపించిన ప్రేమ, అభిమానాలు నాపై మరింత బాధ్యతను పెంచాయని, భవిష్యత్తులో కూడా మీ ప్రేమాభిమానాలు ఇలాగే ఉండాలని నేను కోరుకుంటున్నాను అని తుమ్మల యుగంధర్ అన్నారు.

## సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతికి ఫిబ్రవరి 15న ప్రభుత్వ సాధారణ సెలవు దినంగా ప్రకటించాలి



**కారేపల్లి కెరటం న్యూస్ ప్రతినిధి:**సంత్ సేవాలాల్ మహా రాజ్ ఫిబ్రవరి 15న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాధార ణ సెలవుదినంగా ప్రకటించాలని TGTTF( తెలంగాణ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ ) సింగరేణి మండల అధ్యక్షులు అజ్మీర వీరు నాయక్ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. గత సంవత్సరం ఫిబ్రవరి 15న స్పెషల్ క్యాజువల్ లీవ్ గా ప్రకటించి ఉన్నారు. లంబాడీల ఆరాధ్య దైవంగా కొలి చే శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్కి భారీ ఎత్తున పూజా కార్యక్రమాలు ఉంటాయి. కాబట్టి ప్రభుత్వం ఫిబ్రవరి 15న సాధారణ సెలవు దినంగా ప్రకటించాలనికోరుచున్నాము.

## తుమ్మల యుగేందర్కు కాకాని బర్త్డే గిఫ్ట్

- శ్రీ సిటీలో వరి నాటుతో వినూత్న రీతిలో పేరు రాసి శుభాకాంక్షలు





ఖమ్మం రూరల్, కెరటం న్యూస్

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగేందర్ పుట్టినరోజు వేడుకలను ఖమ్మం రూరల్ మండలంలోని శ్రీ సిటీలో ఆయన అభిమాని కాకాని యశ్వంత్ వినూత్న రీతిలో మంగళవారం వేడుకలు జరిపాడు. పుట్టినరోజును పురస్కరించుకొని గత మూడు రోజుల క్రితం శ్రీ సిటీలోని వరి పొలంలో హ్యాపీ బర్త్ యుగేందర్ అన్న- కాకాని అని రాసి వరి నాటు వేపించాడు. అలాగే శ్రీ సిటీలోని మంత్రి నివాసంలో అభిమానులతో కలిసి అర్ధరాత్రి 12 గంటలకు తుమ్మల యుగేందర్ ముఖచిత్రం కలిగిన మాస్కులను పెట్టుకొని పటాసులు కాలుస్తూ ఉత్సాహంగా కేక్ కటింగ్ ను చేశారు. వీటిని సామాజిక మాధ్యమాల్లో పెట్టడంతో బాగా వైరల్ గా మారాయి. ఈ కార్యక్రమంలో శ్రీ సిటీ సిబ్బంది విజయ్ రెడ్డి, యాకయ్య, జానీ ,ఉప్పి, మహేష్, కళ్యాణ్, వినయ్ కుమార్, నాగేంద్రబాబు, కాసిం తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ గార్డెనింగ్ అవార్డు ప్రదానం



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

8వ గార్డెనింగ్ ఫెస్టివల్లో భాగంగా రాష్ట్ర ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఉత్తమ గార్డెనింగ్ అవార్డునకు ఖమ్మం కలెక్టరేట్ అవార్డు సాధించింది. రాష్ట్ర ఉద్యాన శాఖ కమిషనర్ యాస్మిన్ భాష అవార్డు అందజేశారు. జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ దిశా నిర్దేశంలో జిల్లా ఉద్యాన అధికారి మధుసూదన్ ఆధ్వర్యంలో గార్డెనింగ్ అద్భుతంగా ఆహ్లాదకరంగా మలిచినందుకు గాను ఈ అవార్డు వరించింది. ఈ సందర్భంగా ఉద్యాన అధికారులను కలెక్టర్ అభినందించారు

# కాకిలెక్కలను తలపిస్తున్న కుల గణన

- ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఎద్దేవా

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

రాష్ట్ర ప్రభుత్వం జరిపించిన కులగణన సర్వే తప్పులతడకగా, కాకి లెక్కలతో అశాస్త్రీయంగా ఉందని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్పష్టం చేశారు.కేంద్ర ప్రభుత్వం 2011లో జరిపించిన లెక్కల ప్రకారం తెలంగాణ జనాభా 3 కోట్ల 50 లక్షల 3674కాగా, 2014 సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం 3 కోట్ల 68లక్షల 76వేల 544, రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేసిన సర్వేలో జనాభా 3 కోట్ల 70 లక్షల 77 వేల 544గా నమోదయ్యిందన్నారు. పదేళ్లలో తెలంగాణ జనాభా కేవలం 2లక్షలు మాత్రమే పెరిగిందని ఈ ద్వారా పేర్కొనడం విడ్డూరంగా ఉందని ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో వ్యాఖ్యానిం చారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 2014లో జరిపించిన SKSప్రకారం బీసీలు (ముస్లింలలోని బీసీలు కాకుండా) 52శాతం అని నిర్ధారణ కాగా,



అదిప్పుడు 46శాతమేనని ప్రభుత్వం వెల్లడించ దం, 6శాతం తగ్గించి చూపడం దారుణమని ఆవేదన చెందారు.బీసీల జనాభాను తగ్గించి చూపడమే కాక,ఈ తప్పులతడక సర్వే నివేదికను మంత్రిమండలి ఆమోదించడం, చట్టసభల్లో ప్రవేశపెట్టి ప్రజలకు తప్పుడు సమాచారమిచ్చి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం తీవ్ర అభ్యంతర కరమన్నారు. రాజ్యాధికారంలో బీసీలను భాగస్వాములను చేయాలన్న చిత్తశుద్ధి అధికార పార్టీలో పూర్తిగా లోపించిందని ఎంపీ వద్దిరాజు మండిపడ్డారు. కామారెడ్డి డిక్లరేషన్ను అమలు చేసే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి ఏ కోశానా కూడా లేదనేది ఈ అశాస్త్రీయ కులగణన సర్వేతో తేటతెల్ల మయ్యిందన్నారు.బీసీల పట్ల కాంగ్రెస్ పాలకులకు చాలా చులకన భావం నెలకొందని చెప్పడానికి మంత్రిమండలి కూర్పే ఒక ప్రబల నిదర్శనమని ఎంపీ రవిచంద్ర చెప్పారు. బీసీలలో అత్యధిక సంఖ్యలో ఉన్న మున్నూరుకాపు, యాదవ, ముదిరాజ్, కుర్మలకు మంత్రివర్గంలో చోటివ్వకపోవడం, రాజ్యాధికారంలో న్యాయమైన వాటా దక్కకపోవడం శోచనీయమని ఎంపీ రవిచంద్ర ఆవేదన వ్యక్తంచేశారు.కులగణన సర్వేలో చోటుచేసుకున్న తప్పులను వెంటనే సరిదిద్దాలని, ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్స్ కల్పించాలని, కేబినెట్ విస్తరణలో 4 గురు బీసీలకు స్థానం కల్పించాలని ఎంపీ వద్దిరాజు కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేశారు.అన్ని రంగాలలో తీవ్ర అన్యాయానికి గురవుతున్న బీసీలను బీఆర్ఎస్ మరింత సంఘటితపరుస్తూ న్యాయమైన హక్కులు,వాటా కోసం నిరంతరం పోరాడుతుందని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.

# దేశ ప్రజలు మెచ్చిన బడ్జెట్...

- బీజేపీ స్టేట్ కౌన్సిల్ సభ్యులు డా.శీలం పాపారావు
- కేంద్ర వార్షిక బడ్జెట్ను ప్రశంసిస్తూ
- ఖమ్మంలో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం 2025-26వ సంవత్సరానికి ప్రవేశపెట్టిన వార్షిక కేంద్ర బడ్జెట్ సందర్భంగా బీజేపీ 1 టౌన్ అధ్యక్షులు గడీల నరేష్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర బీజేపీ నాయకులు శీలం పాపారావు పాల్గొని దేశ



ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి మాట్లాడారు. భారతీయుల ఆకాంక్షలను నెరవేర్చే విధంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలనలో సామాన్యులకు, వ్యవసాయదారులకు, ఉద్యోగస్తులకు అందుబాటులో ఉండే విధంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కేంద్ర బడ్జెట్ ను అందుబాటులోకి తీసుకురావడం శుభసూచకం అన్నారు . అలాగే ప్రతిపక్షాలు సైతం అభినందించే విధంగా ఉండటం గమనహర్హం హర్షనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంద సరస్వతి, బోయినపల్లి శేఖర్, వీరవల్లి రాజేష్ గుప్తా, బచ్చు సతీష్, చింతమల్ల వీరస్వామి, బండ్ల రేగన్, కందుల శ్రీకృష్ణ, మట్ట దుర్గాప్రసాద్ రెడ్డి, ప్రతాప్, రుద్ర ప్రదీప్, టౌన్ నాయకులు దీకొండ శ్యామ్, పాలపు రాము, వెగ్గలం జగదీష్, ఊరుకొండ ఖాదర్ , రుద్ర ప్రతాప్, గోలి ఫణి కుమారి, మన్యం నాగమణి, పసుమర్తి సతీష్, పొట్టి మూర్తి జనార్ధన్, బాలి బిందు, మనోజ్ , దార్ల శంకర్ , శ్రీకాంత్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఖమ్మంలో ఘనంగా నాయి బ్రాహ్మణ సేవ సంఘం స్వీకార మహోత్సవం

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఖమ్మం నగరంలోని మేకల భిక్షమయ్య ఫంక్షన్ హాల్ లో నాయి బ్రాహ్మణ సంఘం నగర అధ్యక్షుడిగా యలమందల జగదీష్ మరియు ప్రధానకార్యదర్శిగా గుండ్లపల్లి శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేశారు. జగదీశ్ చేత నాయి బ్రాహ్మణ రాష్ట్ర సంఘం ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం నగర కార్పొరేటర్లు పలువురు హాజరయ్యారు. పెద్ద ఎత్తున నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు, వారి కుటుంబ సభ్యుల మధ్య, ఎంతో ఆడంబరంగా నాయి బ్రాహ్మణ సంఘం నగర అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్ర కమిటీ సమక్షంలో నాయి బ్రాహ్మణుల సమస్యల కోసం ఓ టోల్ ఫ్రీ నెంబర్ ను ప్రారంభించారు. నేటి నుండి నాయి బ్రాహ్మణుల సమస్య తన సమస్య అని ఎవరికి ఏ సమస్య వచ్చిన అండగా ఉంటానని జగదీష్ హామీ ఇచ్చారు. తాను నగర అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత



నాయి బ్రాహ్మణులకు ఐడి కార్డులు మంజూరు చేశామని అన్నారు. పలువురు నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు నగర అధ్యక్షుడు యలమందల జగదీష్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. చావా నారాయణరావు, 10వ డివిజన్ కార్పోరేటర్, ఖమ్మ%శీ% శీలంశెట్టి వీరభద్రం, 53వ డివిజన్ కార్పోరేటర్, ఖమ్మం, యం. లింగం నాయి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, నాయి బ్రాహ్మణ సంఘం ఐక్య వేదిక. గుంజపడుగు హరిప్రసాద్ నాయి గారు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, నాయి బ్రాహ్మణ సంఘం ఐక్య వేదిక మానాల కిషన్ నాయి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. తూముల నాగభూషణం నాయి గారు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు. ఆలేటి సత్య నారాయణ నాయి, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి. సంధ్యాల నర్సింహారావు నాయి గారు, ఖమ్మం జిల్లా కన్వీనర్. రావులపాటి శ్రీనివాస్ నాయి, ఖమ్మం జిల్లా నాయకులు, సంధ్యాల రాము నాయి, గౌరవ అధ్యక్షులు, ఖమ్మం నగర కమిటీ. సురభి సైదులు నాయి, గౌరవ అధ్యక్షులు పాల్గొన్నారు.

# అడవులు లేనిది.. అభివృద్ధి లేదు..

- అభివృద్ధి చెందలేం...
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రకృతిని వెంటబెట్టుకొని, ప్రకృతితోనే నడవాలి
- అటవీ కార్యాలయ భవన శతాబ్ది వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

అడవులు లేనిది అభివృద్ధి లేదని, అభివృద్ధి చెందమని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం అటవీశాఖ కార్యాలయ భవన శతాబ్ది ఉత్సవాల్లో జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డా. సి. సువర్ణ, సిసిఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్ డా. భీమా నాయక్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్‌లతో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమంలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అటవీ అధికారులకు నివాళు లర్పించారు. అటవీశాఖ లో పనిచేసి పదవీ విరమణ పొందిన, శాఖలో పనిచేస్తున్న



అధికారులు తమ అనుభవాలను తెలిపారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్‌పై డాక్యుమెంటరీ ప్రదర్శించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రకృతి ని ప్రక్కన పెట్టుకొని, ప్రకృతి వెంట నడిస్తేనే అన్ని విధాలా ప్రయోజనమన్నారు. అటవీశాఖ కార్యాలయం, కలెక్టర్ క్యాంపు కార్యాలయం, పోలీస్ కమీషనర్ క్యాంపు కార్యాలయాల నిర్మాణం వంద సంవత్సరాలకు పైగా జరిగి, ఇప్పటికి ఉపయోగం ఉన్నాయి. ఇన్ని సంవత్సరాలుగా ఎంతో మంది పెద్దలు అద్భుతంగా పనిచేశారు కాబట్టి, మాకు అప్పుడు ఇక్కడ పనిచేసే అదృష్టం కల్గిందని భావిస్తామన్నారు. కనిపించేది కలెక్టర్, సిపి, డిఎఫ్ఓ అయిన, వారి వెనుక పనిచేసేది వందలాది మంది ఉంటారన్నారు.ప్రతి ఎకరం అటవీ భూమిని కాపాడడానికి అటవీశాఖ అహర్నిశలు కృషి చేస్తుందని కలెక్టర్ తెలిపారు. అడవులు అడవులు అవసరమా అనే భావన ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ఉందని, అడవులు లేనిది అభివృద్ధి లేదని అన్నారు. కృత్రిమ భవనాలు, వస్తువులు కట్టుకొని కొంతకాలం సంతోషంగా వుండగలమేమో కానీ, వచ్చే తరాలకు అన్య6చేసిన వారమవుతామన్నారు. ప్రతి పండగలో ప్రకృతి ఉంటేనే అభివృద్ధి అనే నమ్మకం పెట్టుకున్నాం, అదే ఆలోచనతోనే ముందుకు వెళుతున్నామన్నారు. అడవుల కున్న విలువ, అడవుల అవసరం గురించి విస్తృత ప్రచారం కల్పించి ప్రజల్లో అవగాహన, చైతన్యం తేవాలన్నారు. ప్రకృతిని తోడుపెట్టుకుంటే ఆర్థికంగా బలపడవచ్చు, ఆరోగ్యాగా బలపడవచ్చు, వచ్చే తరాలకు ఒక మంచి ఆస్తిని ఇవ్వవచ్చన్నారు. వైల్డ్ లైఫ్, ఎకో టూరిజానికి అటవీశాఖ చేస్తున్న కృషికి సంపూర్ణగా సహకరిస్తామని కలెక్టర్ అన్నారు. విద్య, వైద్యం, అడవులు అందరికి ఉపయోగంగా వుంటాయని, అందరికి అభివృద్ధి ఇస్తుందని, కాని దాని విలువ కొందరికే తెలుస్తుందని అన్నారు. అందరికోసం కొందరి శ్రమ పనిచేస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ విశ్రాంత అధికారులు, ఎఫ్డివో లు, ఎఫ్ఆర్వో లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చారిత్రిక ఆనవాళ్లు ప్రతిబింబించేలా పర్యాటక ప్రాంతాల అభివృద్ధి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- యాత్రికులను ఆకర్షించేలా పాలేరు లేక్ పార్క్ వద్ద పనులు చేపట్టాలి
- పిక్నిక్ స్పాట్ క్రింద ఖమ్మం ఖిల్లా అభివృద్ధికి చర్యలు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను చరిత్ర ప్రతిబింబించేలా అభివృద్ధి చేయాలని, ఆ దిశగా అధికారులు అవసరమైన చర్యలను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్యలతో కలిసి కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో పురావస్తు, పర్యాటక శాఖ అధికారులతో నేలకొండపల్లి బౌద్ధ స్థూపం, పాలేరు లేక్, ఖమ్మం ఖిల్లా పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై సమీక్షించారు. నేలకొండపల్లి బౌద్ధ స్థూపం, పాలేరు పార్క్, ఖమ్మం ఖిల్లా వంటి పలు పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి చేపడుతున్న చర్యల గురించి కలెక్టర్ వివరాలు తెలుసుకుని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, చారిత్రాత్మక ప్రాంతాల వద్ద సిమెంట్ కట్టడాలను తగ్గించాలని, అక్కడ చేపట్టే



ప్రతి అభివృద్ధి పనిలో మన చరిత్ర ప్రతిబింబించేలా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. చారిత్రక ప్రాంతాల సందర్శకులకు మన చరిత్ర తెలిసే విధంగా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని అన్నారు. బౌద్ధ స్తూపం వద్ద ఓపెన్ ఎయిర్ మ్యూజియం ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు తయారు చేయాలని, అక్కడ వాకింగ్ పార్క్ ఏరియా అభివృద్ధి చేయాలని కలెక్టర్ సూచించారు. రాతి శిల్పాల ప్రదర్శనకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాలకు అధికంగా పర్యాటకులు వచ్చే విధంగా జాతీయ రహదారులలో, ముఖ్యమైన కూడలీల వద్ద సమాచార బోర్డులు, పర్యాటక ప్రాంతాలకు దారి చూపించే సైనేజ్ బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. మన చరిత్ర తెలిసే విధంగా చారిత్రాత్మక ప్రాంతాల వద్ద బోర్డులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. టాయిలెట్ బ్లాకులు, వసతుల కల్పన చేయాలన్నారు. ప్రపంచంలోని ఎథెన్స్ లోని పార్థినన్, ఈజిప్ట కర్నాక్ టెంపుల్ వద్ద అక్కడి చరిత్ర తెలిసే విధంగా అద్భుతంగా ఏర్పాట్లు చేశారని, అదేవిధంగా మన జిల్లాలోని చారిత్రక ప్రాంతాలలో కూడా ప్రజలకు సులువుగా చరిత్ర అర్థమయ్యే విధంగా ఏర్పాట్లు చేయుటకు ప్రణాళి కలు తయారు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పాలేరు లేక్ పార్కు వద్ద ఉన్న పాత నిర్మాణాలకు కావాల్సిన మరమ్మత్తులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సందర్శన ప్రాంతాలుగా తీర్చిదిద్ది, చక్కటి ప్రాంతం సందర్శించిన అనుభూతి కలిగే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. పాలేరు పార్క్ వద్ద అవసరమైన టాయిలెట్ బ్లాక్, టికెట్ కౌంటర్, ముఖ్యమైన మరమ్మతులు వెంటనే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సందర్శకుల బోటింగ్‌కు చర్యలు చేపట్టాలని, కాటేజీల నిర్మాణానికి ప్రణాళిక చేయాలని తెలిపారు. ఖమ్మం ఖిల్లా వద్ద సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేందుకు కార్యాచరణ తయారు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పాత్రికేయులు, ఉద్యోగులు, జిల్లాలోని ఇతర ప్రముఖులు పలుమార్లు ఖమ్మం ఖిల్లాను సందర్శించేలా కార్యక్రమాలు రూపొందించాలని, పిక్నిక్ స్పాట్ క్రింద ఖమ్మం ఖిల్లాను అభివృద్ధి చేసేందుకు అక్కడ నాలుగు నుండి ఐదు వ్యూ పాయింట్ లను అభివృద్ధి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఖిల్లా చుట్టూ ఫెన్సింగ్‌కు చర్యలు తీసుకోవాలని అన్నారు. రోప్ వే నిర్మాణానికి సమస్యల పరిష్కారం త్వరితగతిన చేయాలన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఆర్కిటెక్చర్ వి. సత్య శ్రీనివాస్, సీనియర్ ఇంజనీర్ వెంకటేష్, టూరిజం శాఖ డిఇ లు ఎన్. రామకృష్ణ, ఎం.వి. శ్రీధర్, పురవాస్తు శాఖ ఏడిలు బి. మల్లు నాయక్, ఎన్.నర్సింగ్, అధికారులు, పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ అమ్మవారి తమ్ముడు పోతురాజుకి ప్రత్యేక పూజలు



**దుమ్ముగూడెం కెరటం న్యూస్:** దుమ్ముగూడెం శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి 23వ జాతర మహోత్సవములు రెండో రోజు కార్యక్రమంలో భాగంగా ముత్యాలమ్మ అమ్మవారి తమ్ముడు పోతురాజుని నిలబెట్టారు. ఈ సందర్భంగా పోతురాజు కర్రకి ముడుపులు కట్టి అమ్మవారి ఆలయం ధ్వజస్తంభం దగ్గర పోతురాజును నిలబెట్టి పూజలు నిర్వహించారు. దీంతో ఈ రోజు నుండి పోతురాజుకు జాతర పూర్తయ్య వరకు పూజలు నిర్వహిస్తారు. రెండో రోజు కార్యక్రమంలో భాగంగా దాతలు ఇచ్చిన పట్టు వస్త్రాలతో ఉదయం మధ్యాహ్నం సాయంత్రం అమ్మవారికి అలంకరణ నిర్వహించారు. ఉదయం గ్రామం లో ఇంటింటికి వెళ్లి జోగిబుట్టలతో బియ్యం సేకరించగా, సాయంత్రం ప్రతి ఇంటిలో ఉండిన తొలిచూరి అన్నాన్ని (కూడి ఘటాలు) అమ్మవారికి నైవేద్యంగా గ్రామస్తులు సమర్పించారు. జాతరలో పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత అన్నదానాన్ని నిర్వహించారు.

## దెబ్బతిన్న రోడ్లను పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య



**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

దుమ్ముగూడెం మండలంలో భద్రాచలం టు చర్ల ప్రధాన రహదారిపై విపరీతమైన గుంతలు ఏర్పడి వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య దెబ్బతిన్న రోడ్లను ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలో తీవ్రంగా దెబ్బతిన్న గంగోలు, సీతారామపురం, నర్సాపురం, తురుబాక రోడ్లను పరిశీలించిన ఆయన మాట్లాడుతూ చర్ల, వెంకటాపురం మండలాల్లోని వివిధ క్వారీల నుంచి ఇసుకను రవాణా చేస్తున్న భారీ వాహనాల రాకపోకల వల్లి ఈ రోడ్లు అధ్వాన్నంగా మారడానికి కారణమన్నారు. రోడ్ల దుస్థితి, ప్రజల అవస్థల పై చైర్మన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మరింత నష్టం జరగకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని, రహదారులను పరిరక్షించాలని, తక్షణ మరమ్మతు పనులను ప్రారంభించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. ఆర్థికపరమైన సమస్యలు ఏవైనా ఉంటే రోడ్డు రిపేర్లకు ఎస్టిమేషన్ జనరేట్ చేసి తనకి సమర్పిస్తే ప్రభుత్వం నుండి నిధులు సమకూరుస్తామని హామీ ఇచ్చారు. భారీ వాహనాల రాకపోకలను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని, రోడ్డు చెక్కుచెదరకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఏ ఈ కాట్రగడ్డ శ్రావణ్ కుమార్, దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరమాచినేని వినిల్, టీపీసీసీ మీడియా %ఒ% కమ్యూనికేషన్స్, జిల్లా కన్వీనర్ కనుబుద్ది దేవా, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పూజారి సూర్యచంద్రరావు, శంకర్ తదితరులు పాల్గొన్నారు

## 141 సిఆర్పిఎఫ్ బెటాలియన్ ఆధ్వర్యంలో వలస ఆదివాసి గ్రామం మానుగట్టలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం



**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

సోషల్ ఎంగేజ్మెంట్ అండ్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా 141 బెటాలియన్ సిఆర్పిఎఫ్ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండలంలో మానుగట్ట గ్రామాన్ని దత్తత తీసుకోగాఅందులో భాగంగా మంగళవారం వలస ఆదివాసి గ్రామం మానుగట్ట లో 141 వ సిఆర్‌పిఎఫ్ బెటాలియన్ కమాండెంట్ రితీష్ కుమార్ (భద్రాచలం) వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. పలు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న నివాసితులను పరీక్షించి ఉచితంగా మందులు అందించారు. ఈ వైద్య శిబిరానికి మానుగట్ట గ్రామంలోని 242 మంది ఆదివాసి మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, సబ్ ఇన్స్పెక్టర్ గణేష్, మానుగట్ట గ్రామ పెద్ద ఐతయ్య పాల్గొన్నారు.